RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -108 పేజీలు - 08 వెల - 04/- శనివారం 1 ఫిబ్రవరి 2025


# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతతో ఆదర్శం

వికసిత భారత్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

మూడో టర్మ్‌లో ..మూడురెట్ల వేగంతో అభివృద్ధి

బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం

స్వయంసమృద్ధి, స్వావలంబన దిశగా దేశం పురోగతి

370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు

25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం

3కోట్ల మంది పేదలకు ఇల్లు నిర్మించబోతున్నాం

కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'

ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాట ఘటన విచారకరం

ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

2లో



**న్యూఢిల్లీ, జనవరి 31: ఆంధ్ర ప్రగతి:** సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం.. 'వికసిత్ భారత్' నిర్మాణమే..అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు.



## అధికార పక్షం గెలిచినప్పుడే రాష్ట్రంలో సుస్థిరపాలన

రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని చెప్పడంలేదు: సీఎం చంద్రబాబు

కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు... నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం

రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచన



జనవరి31ఆంధ్ర ప్రగతి: సీఎం చంద్రబాబు కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. త్వరలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండడంతో, ఈ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి బలపరుస్తున్న అభ్యర్థులు రాజశేఖర్, రాజేంద్రప్రసాద్ లను భారీ మెజారిటీ గెలిపించాలని తెలిపారు. ఏ ఎన్నిక వచ్చినా అధికార పక్షం గెలిచినప్పుడే రాష్ట్రంలో సుస్థిరపాలన ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని ఉద్బోధించారు. ఇచ్చిన హామీలపై కృషి చేయాల్సిన అవసరం ఉందని, అయితే రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడంలేదని నేతలతో అన్నారు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకుంటూనే హామీలు అమలు చేస్తామని తెలిపారు.రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని, గాడి తప్పిన వ్యవస్థలను ఇప్పుడు చక్కదిద్దుతున్నామని చెప్పారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

## అత్యంత శక్తివంతమైన దేవత వాసవీ కన్యకాపరమేశ్వరి

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు





పెనుగొండ,జనవరి31ఆంధ్ర ప్రగతి: జిల్లాలోని పెనుగొండలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పించారు. మిగతాది 2లో...

## సీఐడీ మాజీ డీజీ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపుకు నిర్ణయం



2లో

## 'జనంలోకి జనసేన'

ఫిబ్రవరి 2న పుంగనూరు నియోజకవర్గంలో జనసేన బహిరంగ సభ

సోమల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో సభ

అమరావతి,జనవరి31ఆంధ్ర ప్రగతి: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో ఫిబ్రవరి 2న 'జనంలోకి జనసేన' బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ భారీ బహిరంగ సభకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. నియోజకవర్గంలోని సోమల మండలం కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ లో ఈ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో నాగబాబుతో పాటు తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన చిత్తూరు జిల్లా ముఖ్య



## నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు



2లో

## తిరుమలలో 4న రథసప్తమికి భారీగా ఏర్పాట్లు

ఆర్జిత సేవలు, విఐపి దర్శనాలు రద్దు - టిటిడి పాలకమండి నిర్ణయం



2లో

# ఎమ్మెల్సీ కోడ్ ముగిశాక డిఎస్సీ నోటిఫికేషన్

టీచర్ల బదిలీలపై ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తీసుకొస్తాం

జగన్ ఫీజు బకాయిలు 3వేల కోట్లు పెట్టారు

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడి

అమరావతి,జనవరి31ఆంధ్ర ప్రగతి: రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మార్చిలో పక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఈ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. మిగతాది 2లో...



## నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీశ్ కుమార్ గుప్తా

ఏపీ పోలీస్ బాస్ గా హరీశ్ కుమార్ గుప్తాను నియమించిన ప్రభుత్వం



అమరావతిజనవరి31ఆంధ్ర ప్రగతి: ఏపీ కొత్త డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తాబాధ్యతలు స్వీకరించారు. ఇవాళ కుటుంబ సభ్యులతో కలిసి తన ఛాంబర్ లోకి ప్రవేశించిన ఆయన, లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. నూతన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు పోలీసు ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీనియర్ ఐపీఎస్ అధికారి ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీకాలం నేటితో ముగిసింది. ఇవాళ ఆయనకు పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది.

# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. ఆరంభంలో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఇటీవలే తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. 'మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభించుకుంటున్నాం. ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం' అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం. ఒకే దేశం-ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాం అని అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఒలింపిక్ పతకాలు సాధిస్తూ దేశం గర్వించేలా చేస్తున్నారు. వారి సాధికారకతకు కృషి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవల కల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 91 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలకు సాధికారికత కల్పిస్తున్నాం. 3 కోట్ల మందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'ను మొదలుపెట్టాం. భారత్ తన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించే రోజు ఎంతో దూరంలో లేదు. ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఇ-కామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి. సైబర్ సెక్యూరిటీలో సమర్థత కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ వంటివి సామాజిక, ఆర్థిక, దేశ భద్రతకు పెను సవాళ్లుగా మారాయి. ప్రపంచ వేదికపై డిజిటల్ టెక్నాలజీలో భారత్ కీలకపాత్ర పోషిస్తోంది. మన యూపీఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా ప్రశంసించాయి. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా 1.75లక్షల ఆరోగ్య మందిర్‌లను ఏర్పాటుచేశాం. క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం వారు ఉపయోగించే పలు ఔషధాలపై కస్టమ్ సుంకాన్ని రద్దు చేశాం. గర్భిణులు, పిల్లల వ్యాక్సినేషన్ కోసం యు-విన్ పోర్టల్‌ను ప్రారంభించాం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు సాగు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం. కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో 'మిషన్ మౌసం'ను ప్రారంభించాం. సహకార రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం అని వివరించారు. ఆర్టికల్ 370 తర్వాత జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి. సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనేవి ప్రభుత్వ పాలనకు బలమైన స్తంభాలుగా మారాయన్నారు. సరిహద్దుల రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. వామపక్ష అతివాదానికి వ్యతిరేకంగా పోరాటం చివరిదశకు చేరింది. నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కు తగ్గింది. రక్షణ రంగంలో స్వావలంబన దిశగా కీలక అడుగులు వేస్తున్నాం అని రాష్ట్రపతి అన్నారు. బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్లమందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. దేశంలో లక్షా 15 వేల మంది మహిళలు లక్‌పతీ దీదీలుగా మారారు. మూడు లక్షలమంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం' అని రాష్ట్రపతిముర్ము తన ప్రసంగంలో వివరించారు. రాజ్యాంగం ముందునాటి చట్టాలను సమీక్షిస్తున్నాం..ప్రస్తుత కాలానికి తగినట్లు ఆ చట్టాలను మారుస్తున్నాం. అటల్ టన్నెల్, సోన్‌మార్గ్ టన్నెల్ వంటివి నిర్మించాం. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచిందిభావితరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం. చ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో మిషన్ మౌసంను ప్రారంభించాం అని వివరించారు. ఆమె ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు. అంతకుముందు రాష్ట్రపతి సంప్రదాయ పద్ధతిలో పార్లమెంట్‌కు చేరుకోగానే ఉప రాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓంబిర్లాలు స్వాగతం పలికారు.

## అత్యంత శక్తివంతమైన దేవత వాసవీ కన్యకాపరమేశ్వరి

### అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కలియుగ పార్వతీదేవిగా అహింసా, శాంతి, సంపద గురించి చాటి చెప్పిన దేవతా వాసవి కన్యకా పరమేశ్వరి అని అన్నారు. 2600 ఏళ్ల క్రితం అహింస జరగకూడదని 102 మంది గోత్రీకులతో ఆత్మార్పణ చేసుకున్న మహిమాన్సురాలు వాసవి కన్యకాపరమేశ్వరి అని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఆర్యవైశ్యులే కాకుండా అందరి భక్తుల మన్ననలు పొందుతున్న ఏకైక దేవత వాసవి కన్యకా పరమేశ్వరి అని చెప్పారు. తొలిసారిగా వాసవి కన్యక పరమేశ్వరి అమ్మ వారిని దర్శించుకోవడం ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఆర్యవైశ్యులు సమాజంలో కష్టపడి పనిచేసి నీతి నిజాయితీగా సంపాదించిన సంపాదనలో సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేయటం వారి రక్తంలోనే ఉందన్నారు. ఆర్యవైశ్యులు ధనాన్ని ధర్మ కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమని కొనియాడారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి తెలివితేటలతో అభివృద్ధి పరచాలన్నది ప్రభుత్వ ధ్యేయమని చెప్పుకొచ్చారు. ప్రజల కోసం ప్రభుత్వం వాట్సప్ గవర్నర్స్ ప్రారంభించామని తెలిపారు. ఫోన్లలో పోస్టు చేసిన మెసేజ్‌కు తక్షణమే సమాధానం ఇస్తామన్నారు. 2047 విజన్ 2.0 స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నది ఆర్యవైశ్యులే అని వెల్లడించారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని ఆ కన్యకా పరమేశ్వరుని మొక్కుకున్నానన్నారు. అమ్మ ఆశీస్సులతో ఈ పెనుగొండ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. ఉండవల్లి నివాసం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో పెనుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు నేతలు ఘన స్వాగతం పలికారు.

## ఎమ్మెల్సీ కోడ్ ముగిశాక డీఎస్సీ నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు. జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేలు కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. 'మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది' అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు. ఇదిలావుంటే పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు ఎక్కువ ఉన్నారంటూ మంత్రి సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారనే దానిపై అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పొలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అవసరమా అని అధికారులను అడిగారు. బందోబస్తు పేరుతో పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి ప్రతిరోజు కార్యకర్తలు వస్తారు కాబట్టి, వారి వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెట్ట వద్దంటూ హితువు పలికారు. 'మా పార్టీకి కార్యకర్తలే బలం... కార్యకర్తలు సమస్యలపై వచ్చినప్పుడు పోలీసులు హడావుడితో వారిని ఇబ్బంది పెట్టొద్దు' అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## తిరుమలలో 4న రథసప్తమికి భారీగా ఏర్పాట్లు

### ఆర్జిత సేవలు, విఐపి దర్శనాలు రద్దు - టిటిడి పాలకమండి నిర్ణయం

తిరుమల,జనవరి31ఆంధ్ర ప్రగతి: రథసప్తమిని పురస్కరించుకుని రెండు లక్షల మంది వస్తారని అంచనా వేశామని టిటిడి ఛైరమన్ బిఆర్ నాయుడు అన్నారు. రథసప్తమి నాడు ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశామన్నారు. టైం స్లాట్ టికెట్స్‌ను ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు రద్దు చేశామని తెలిపారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం కలిగిన భక్తులకు నిర్ణీత సమయంలో దర్శన భాగ్యం కల్పిస్తామని చెప్పారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ పాలకమండలి శుక్రవారం సమావేశమైంది. రథసప్తమిని పురస్కరించు కుని ఏర్పట్లపై టీటీడీ పాలకమండలి సమావేశం నిర్వహించింది. రథసప్తమి ఏర్పాట్లపై సభ్యులు, అధికారులతో సమావేశంలో చర్చించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, సౌకర్యాలపై అధికారులకు టీటీడీ చైర్మన్ పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 4వ తేది జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై పాలకమండలి సమావేశం నిర్వహించి నట్లు తెలిపారు. సప్త వాహనాలపై శ్రీవారు తిరుమాడ వీధుల్లో ఊరేగి దర్శన భాగ్యం ఇస్తారని అన్నారు. రథసప్తమి నాడు ఉదయం 6:44 గంటలకు సూర్యోదయ గడియలు రానున్నాయని.. ఈ ఘడియల్లో స్వామి వారిని సూర్య కిరణాలు తాకుతాయని చెప్పారు. రథసప్తమి సందర్భంగా 1250 మంది పోలీసులు, 1000 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ÷ార్కింగ్, అగ్నిప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్యాలరీలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చక్రస్నాన సమయంలో పుష్కరిణిలో గజ ఈతగాళ్లను నియమించామని వెల్లడించారు. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్నపానీయాలు వితరణ చేస్తామన్నారు. ఆలయ మాడ విధుల్లో చలవపందిళ్లు ఏర్పాటు చేశామని.. 8 లక్షల లడ్డూలు భక్తుల సౌకర్యార్థం అందుబాటులో పెడుతామన్నారు. తిరుమలను విద్యుత్, పుష్పాలంకరణతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని టీటీడీ పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

## సీఐడీ మాజీ డీజీ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపుకు నిర్ణయం

అమరావతి,జనవరి31ఆంధ్ర ప్రగతి: సీఐడీ మాజీ డీజీ, ఐపీఎస్ అధికారి సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ ఏడాది మే 31 వరకు సస్పెన్షన్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సంజయ్ సస్పెన్షన్‌ను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నిర్ధారించింది. సంజయ్ సస్పెన్షన్‌పై నియమించిన కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగించాలని కమిటీ నిర్ణయించింది. దీంతో సంజయ్ సస్పెన్షన్ పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఐడీ మాజీ చీఫ్‌గా, అగ్నిమాపకశాఖ డీజీగా ఉన్న సమయంలో పలు అవకతవకలకు పాల్పడ్డారని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదికను పరిశీలించిన ప్రభుత్వం ఆయన కేసును ఏసీబీకి అప్పగించింది. కేసు నమోదు చేసిన ఏసీబీ ప్రాథమిక సాక్ష్యాధారాలున్నాయని నివేదిక ఇవ్వడంతో పాటు ఆయనపై క్రిమినల్ కేసును నమోదు చేసింది. దీంతో సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆయన సస్పెన్షన్‌ను కేంద్రహెూంమంత్రిత్వ శాఖ కూడా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో సంజయ్ సస్పెన్షన్‌పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సమావేశమై.. ఆయన సస్పెన్షన్‌ను పొడిగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మే 31 వరకు పొడిగిస్తూ కమిటీ సిఫార్సు చేసిన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. కాసేపటి క్రితమే సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ఆర్డర్స్ పాస్ చేసింది సర్కార్.

## గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు... సుప్రీంకోర్టులో వైసీపీ నేతలకు తీవ్ర నిరాశ

**వల్లభనేని వంశీ అనుచరుల అరెస్ట్**

**వంశీపైనా ఆరోపణలు**

**ముందస్తు బెయిల్ కోసం నిందితుల ప్రయత్నాలు**

**హైకోర్టు ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమన్న సుప్రీంకోర్టు**

అమరావతి,జనవరి31ఆంధ్ర ప్రగతి: గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

ఈ కేసులో వైసీపీ నేతలు గతంలో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, కింది కోర్టుకు వెళ్లాలని ఆదేశిస్తూ, వారి బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. దాంతో, హైకోర్టు ఉత్తర్వులపై 33 మంది నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం... ఈ కేసులో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. హైకోర్టు చెప్పినట్టే నిందితులు ట్రయల్ కోర్టుకు వెళ్లాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. అయితే వైసీపీ నేతలకు కొద్ది మేరకు ఊరట కలిగిస్తూ... ట్రయల్ కోర్టుకు వెళ్లేందుకు రెండు వారాల గడువు ఇచ్చింది. రెండు వారాల వరకు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసు మెరిట్స్ లోకి తాము వెళ్లడం లేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ వెల్లడించారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులను పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. వంశీపైనా ఆరోపణలు ఉండడంతో ఆయన కూడా ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

## నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు

అమరావతి,జనవరి31ఆంధ్ర ప్రగతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన ప్రచారం చేయనున్నారు. ఎన్డీయే పొత్తులో భాగంగా బీజేపీ తరపున ప్రచారం చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఢిల్లీకి చంద్రబాబు రేపు వెళ్లనున్నారు. బీజేపీకి మద్దతుగా తెలుగువారున్న ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. దీనికి సంబంధించి నేడు ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్‌తో టీడీపీ ఎంపీలు సమావేశం కానున్నారు. ఆదివారం రోజు ఎంపీలతో కలిసి బీజేపీ తరపున చంద్రబాబు ప్రచారం చేయనున్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్, బీజేపీ, ఆప్ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రతి పార్టీ తమ అగ్రనాయకులను రంగంలోకి దింపుతూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికలకు మరి కొన్ని రోజులు మాత్రమే ఉండడంతో జోరుగా ప్రచారం సాగుతోంది. పోటాపోటీలు ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలు ప్రకటిస్తూ ఓటర్లను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో ముఖ్య నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల నేతలతో నేడు ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామని తెలిపారు. ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికల్లో వారిని భారీ మెజార్టీతో గెలిపించేలా చూడాలని ఆదేశించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 1 ఫిబ్రవరి 2025

# యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్న త్రిమూర్తులు..!



హోల్ సేల్ వ్యాపారులు ఆడిందే ఆట.. పాడిందే పాట.

- రిటైల్ వ్యాపారులకు అధిక ధరలకు విక్రయిస్తున్న" త్రిమూర్తులు."
- యూరియా మార్కెట్ ధర 350 రూపాయలు.
- చోద్యం చూస్తున్న వ్యవసాయ అధికారులు.
- రిటైల్ దుకాణాల్లో బిల్లులు ఇస్తే ఒట్టు.
- వైసిపి ప్రభుత్వహాయంలో యూరియా కొరత లేదంటున్న రైతులు.
- కూటమి ప్రభుత్వంలో యూరియా కొరత.
- ఈ క్రాప్ నమోదులో అధికారుల నిర్లక్షం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:**
రబీ సీజన్ ప్రారంభం కావడంతో,వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంతో యూరియా దొరకక రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ క్రాప్ నమోదు ప్రక్రియ చేయడంలో అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్టుగా కనపడుతుంది.వైసిపి ప్రభుత్వంలో రబీ,ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళికలు అప్పటి ప్రభుత్వం చేపట్టింది.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అవసరం మేరకు పంటల వివరాలను సేకరించి రైతులకు కావల్సిన యూరియా ను తెప్పించేది.తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయ అధికారులు ఈ క్రాప్ నమోదు విషయంలో నిర్లక్షం విహించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యానికి రైతులకు యూరియా దొరకక బ్లాక్ మార్కెట్ లో 270 రూపాయలకు దొరికే యూరియా నేడు 350 రూపాయలు పెట్టీ కోణాలనుకున్న దొరకని పరిస్థితి ఎదురైంది.నంద్యాల పట్టణంలో త్రిమూర్తులుగా పేరొందిన హోల్సేల్ వ్యాపారులు చెప్పిందే వేదం.రిటైల్ వ్యాపారులకు 290 ,నుంచి 300 కు ఇస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.వివరాల్లోకి వెళితే గత రబీ సీజన్లో వర్షాలు పడక రైతులు పంటలు వేయలేకపోయారు.నీళ్లు సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు పంటలు వేశారు.ఈ ఏడాది వరుణ దేవుడు కరుణించడంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిశాయి.వర్షాలు ఊహించని స్థాయిలో పడటంతో రైతుల కళ్ళలో ఆనందం కనిపిస్తుంది.రైతుల కళ్ళలో ఆనందాన్ని వ్యవసాయ అధికారులు,త్రిమూర్తులు నిరాశకు గురిచేశారు.ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 1.49 లక్షల హెక్టార్లలో సాగుచేశారు.వ్యవసాయ అధికారులు రబీ,ఖరీఫ్ సీజన్లలో రైతులు సాగుచేసే వివరాలు ప్రభుత్వానికి చెరవేస్తే అందుకు అనుగుణంగా యూరియా ను ఆయా జిల్లాలకు పంపించడంతో యూరియా సమస్య ఉండేది కాదు.ప్రస్తుతం అధికారులు ఈ క్రాప్ నమోదులో ప్రభుత్వానికి నివేదికలు సరిగా పంపనట్లు సమాచారం.జనవరి 1 వ తేది నుంచి జిల్లాకు యూరియా ప్రభుత్వం నుంచి 9 వేల టన్నులు వచ్చింది.వీటిలో మార్క్ ఫెడ్ కు 4500 టన్నులు,హోల్సేల్ వ్యాపారులు( త్రిమూర్తులు) లకు ప్రభుత్వం 4500 టన్నులు కేటాయించింది.ప్రభుత్వం ఒకొక యూరియా బస్తా హోల్సేల్ వ్యాపారులకు 232 రూపాయల ప్రకారం ఇస్తుంది.హోల్సేల్ వ్యాపారుల నుంచి రిటైల్ వ్యాపారులకు266 కానీ 268 రూపాయలకు ఇవ్వాల్సింది పోయి వారికే 290 నుంచి 300 వందలకు విక్రయిస్తున్నారు తెలుస్తోంది.అంతా ధర పడటం తో వారు కొద్దిగా లాభం వేసుకొని యూరియా ఒకొక్క బస్తా 350 కు విక్రయిస్తున్నారు.హోల్సేల్ వ్యాపారులు అన్ని రిటైల్ వ్యాపారస్తులకు యూరియా ఇవ్వకుండా వారికి నచ్చిన వారికే యూరియాను అందిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.రైతులు మాత్రం ఈ ఏడాది వర్షాలు బాగా పడటంతో రెండవ పంట వేసేందుకు సిద్ధం అయినా యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్నామని కంట తడి పెడుతున్నారు.ఎన్నడూ లేనివిధంగా నంద్యాలలో వ్యాపారులు యూరియా కొరత సాకు చూపుతూ 350 నుంచి 370,380 కి విక్రయిస్తున్నారని వాపోతున్నారు.అధికారులు పంట నమోదు వివరాలు ప్రభుత్వానికి సరైన నివేదికలు పంపించకపోవడంతో సరిపడేంత యూరియా రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.గతంలో ఒకొక్క రైతుకు 10 నుంచి 15 యూరియా బస్తాలు రైతు భరోసా,సొసైటీ లో ఇచ్చేవారు.యూరియా కొరతతో ఒకొక్క రైతుకు రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నట్టు సమాచారం.త్రిమూర్తుల్లో కొందరు ఒక టన్ను యూరియా ఇవ్వాలంటే మిగతా కంపినీలకు చెందిన వాటిని అంటగడుతున్నట్టు తెలుస్తోంది.వైసిపి ప్రభుత్వంలో అధికారులు ముందస్తుగానే రైతులకు అవసరమైన యూరియా ను అందుబాటులో పెట్టేవారు.తెలుగుదేశం ప్రభుత్వ హయంలో అధికారులు చెప్పిందే వేదం కావడంతో యూరియా వివరాలు అందించడంలో ఘోరంగా విఫలం అయారనని కొందరు రైతులు వాపోతున్నారు. త్రిమూర్తులు,అధికారులు ములాఖాత్ కావడంతోనే యూరియా కు రెక్కలు వచ్చాయని రైతులు వాపోతున్నారు.మరో విశేషం ఏమంటే వ్యవసాయ అధికారుల కార్యాలయంలో సమాచారం ఏమి అడిగినా గోప్యం.ఎరువులు,పురుగుల మందుల దుకాణాలు స్థానిక అధికారులు తనిఖీలు చేస్తారో లేదో తెలియదు.అడపా దడపా విజిలెన్స్ అధికారులు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేస్తారు కానీ మీడియా కు సమాచారం ఇవ్వరు.అంతా గోప్యం.విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేసిన తర్వాత కూడా ఎక్కడెక్కడ తనిఖీలు చేసిన విషయం కూడా గోప్యం.ప్రభుత్వంలో ఒక భాగం కాదా విజిలెన్స్.రిటైల్ దుకాణాల్లో యూరియా కానీ ఏమి కొనుగోలు చేసినా బిల్లు ఇస్తారు అనుకోవటం పొరపాటే.కొందరు బిల్లు ఎందుకు ఇవ్వరు అని ప్రశ్నిస్తే యూరియా లేదుపో అనడంతో వారు చెప్పిన ధరకు అన్నీ మూసుకొని రైతులు పోతున్నారు.వ్యవసాయ అధికారులు,సేల్ ట్యాక్స్ అధికారులు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.నంద్యాల వ్యవసాయ అధికారుల పరిధిలో ఎన్ని దుకాణాలు ఉన్నాయి,ఎన్ని అనుమతులు ఉన్నాయి వివరాలు గోప్యం.మరో విశేషం ఏమంటే దుకాణాలకు రెన్యువల్ లేకపోయినా విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు.త్రిమూర్తుల్లో ఒకరిపై పలు మార్లు కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే.మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఇటీవల యూరియా కొరత నివారించేందుకు వివిధ ప్రాంతాల్లోని యూరియాను నంద్యాలకు తెప్పిస్తున్నారు.రైతులు ఇబ్బందులు పడకుండా యూరియా అధికంగా నంద్యాలకు తెప్పించడానికి విజయవాడ కు వెళ్లినట్టు సమాచారం.త్రిమూర్తులు అనే పదం నంద్యాల వాసులకు బాగా కలిసి వస్తుంది.




## ఏపీ మార్క్ ఫెడ్ బోర్డు సమావేశంలో పాల్గొన్న డైరెక్టర్ తులసి రెడ్డి..!

**-రైతుల సంక్షేమానికే మొదటి ప్రాదాన్యత. -యూరియా కొరత అధికమిస్తాం.**

ఆంధ్ర ప్రగతి విజయవాడ జనవరి 31:
రాష్ట్రంలోని రైతులకు టిడిపి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి స్పష్టం చేశారు. శనివారం విజయవాడలో ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగారు రాజు, డైరెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆధ్వర్యంలో బోర్డు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో భాగంగా ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను, పంట గిట్టుబాటు ధరలను ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పంటలకు గిట్టుబాటు ధర అందిస్తున్నామని చెప్పారు. కంది పంట సాగుచేసే రైతన్నల కోసం నంద్యాల జిల్లా డోన్ నియోజక వర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు.







మార్కెట్ ధర కంటే మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు అధిక ధర ఇస్తున్నట్టు ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జొన్న, తదితర పంటలతో పాటు, మిల్లెట్స్ కు సైతం గిట్టుబాటు ధర, కొనుగోలు చేయాలన్న విషయాన్ని బోర్డు సమావేశంలో చర్చించామన్నారు. ఇదే సమయంలో రైతులు యూరియా కొరత విషయాన్ని బోర్డు సమావేశంలో చైర్మన్, ఎండి దృష్టికి తీసుకువెళ్ళి చర్చించామని తులసి రెడ్డి తెలిపారు. త్వరలో జిల్లా కేంద్రాలతో పాటు, అవసరం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమీప ప్రాంతాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తులసి రెడ్డి రైతులను కోరారు.

## గ్యాస్ సిలిండర్ పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జనవరి 31: నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం ప్రమాదంలో గాయపడి నంద్యాల జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న భాదితులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, గోవిందరెడ్డి, శివారెడ్డి, పిపి మధుసూదన్ రెడ్డి, నంద్యాల జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ శివనాగిరెడ్డి, సుబ్బన్న, మల్లేశ్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## 38వ వార్డు ఇన్చార్జ్ శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో

# పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫారూఖ్ ఆధ్వర్యంలో నందమూరి నగర్ మరియు వైయస్సార్ నగర్ 38 వార్డుకు వచ్చిభూమి పూజ కార్యక్రమంలో ఒక కోటి ఐదు లక్షలు మొదటి విడతగా విడుదల చేసినందుకు 38వ వార్డు ఇంచార్జ్ శివ నాగిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. 38 వార్డ్ వైయస్సార్ నగర్ లో రోడ్లు , డ్రైన్లుపనులు మొదలు పెట్టడం జరిగినది. రోడ్లు , డ్రైనేజీలు పనుల కోసం వైఎస్సార్ నగర్ నందమూరి నగర్ లో ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ఆలోచనతో మన ప్రియతమ నాయకుడు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ కృషితో పట్టుదలతో ఈ పనులను ప్రారంభించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో 38వ వార్డు ఇన్చార్జి దేరెడ్డి శివనాగిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాల్గొని మన



ప్రియతమ నాయకుడు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ వారి కుమారులు ఫిరోజ్ లకు నందమూరి నగర్, వైయస్సార్ నగర్ ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది.



## ఏపీకి ప్రత్యేక హోదాపై ప్రశ్నించాలి

**హోదా ఇవ్వకపోతే మద్దతు ఉపసంహరించుకోవాలి : షర్మిల**

అమరావతి,జనవరి31ఆంధ్ర ప్రగతి:
కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హోదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హోదా ఇవ్వకపోతే తక్షణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించుకోవాలన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రాన్ని ప్రత్యేక హోదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హోదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు. 2014లో బీజేపీ ప్రత్యేక హోదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవిస్తున్న దృష్ట్యా హోదాపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.



# భారతీయ సంస్కృతి అన్ని సంస్కృతులకు మాతృక

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**



ఆంధ్ర ప్రగతి ఆదోని జనవరి 31: ప్రపంచంలోని అన్ని సంస్కృతులకు మాతృక భారతీయ సంస్కృతి అని, అటువంటి భారతీయ సంస్కృతిని కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా అందరూ ఆచరించడమంటే దేశ ప్రతిష్టను పెంచడమే నని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని పట్టణం, మేదరగేరిలో వెలసిన శ్రీ మల్లాలమ్మ దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక , సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమంతో ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో పలువురు ధార్మిక ప్రముఖులు ప్రసంగించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై గీతాప్రచారకులు యం. నాగరాజు స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎన్.భీమిరెడ్డి, మల్లాలమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు తిరుమలేశ్, యం.ఎస్. రాజు, యం.బి.బాబు, యుం.బి.రఘు, యం.ఎస్.రఘు, యం.ఎస్. బాబు, యం.బి. నరేశ్, రామాంజనేయులు, తిమ్మప్ప, రాజు ధర్మ ప్రచారకులు మహేశ్ శర్మ, సీతారాములు, సత్యనారాయణ, హరిసర్వోత్తమ రెడ్డి, సోమిరెడ్డి, భీమలింగేశ్వర రెడ్డి, వి.హిం.ప. మహిళా మండలి ప్రముఖులు రాధారెడ్డి, అరుణా రెడ్డి, లలితమ్మ, లక్ష్మీ, అనుపమ, నాగరత్నమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంధులకు నూతన వస్త్రాల పంపిణీ.

**-గాంధీజీ, లూయీ బ్రెయిలీ లకు ఘన నివాళి.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:
నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, కంటి చూపు దివ్యాంగ ఉద్యోగుల సంఘం, ఐఎంఏ నంద్యాల, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో గురువారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో గాంధీ వర్ధంతి, లూయీ బ్రెయిలీ జయంతి ఉత్సవాలలో భాగంగా అంధులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్,ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,కంటి చూపు దివ్యాంగుల ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఓబులేసు పాల్గొని ప్రసంగించారు. ముందుగా గాంధీజీ,లూయీ బ్రెయిలీ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. కంటి చూపు దివ్యాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.దివ్యాంగులకు సహకరిస్తున్న డాక్టర్ లక్ష్మీ సౌజన్య, లయన్స్ క్లబ్ సభ్యులు రవి ప్రకాష్, రామన్న, వెంకటేశ్వర్లను దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి,డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ అంధత్వం అధికమించి అభివృద్ధి పథం లో నడవాలని పిలుపునిచ్చారు. కృత్రిమ మేధ సహకారంతో నూతన కంటి అద్దాలు ఇటీవల హైదరాబాదులో ఆవిష్కరించారని, వాటి సహకారంతో కంటి చూపు లేని వారు అనేక ప్రయోజనాలు పొందడానికి ఆస్కారం ఏర్పడుతుందని, వాటిని నిరుపేద అంధ కళాశాల విద్యార్థులకు ఐఎంఏ ,లయన్స్ క్లబ్ తరపున అందజేస్తామని అన్నారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.కంటి చూపు దివ్యాంగుల ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఓబులేసు, స్పందన అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన దివ్యాంగులు నిరుద్యోగ దివ్యాంగులకు సహకారం అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. దివ్యాంగులు చదువులో, క్రీడలలో రాణించి ఉద్యోగాలు సాధించి జీవితంలో పైకి ఎదగడానికి కృషి చేయాలని అన్నారు.ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ నంద్యాల, జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలకు నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు.ఐఎంఏ తరపున భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ అధ్యక్షురాలు డాక్టర్ అరుణకుమారి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, స్పందన అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్,సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు రవి ప్రకాష్, రామన్న, వెంకటేశ్వర్లు, కంటి చూపు దివ్యాంగుల యువజన విభాగం అధ్యక్షులు లింగస్వామి, కంటి చూపు దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దౌలత్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవి.

**-మాజీ సైనికుని కుటుంబాన్ని ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా పరామర్శించారు.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:నంద్యాల పట్టణం ఆరో వార్డు ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఉన్న కార్గిల్ వీరుడు మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ నివాసంలో వారి కుటుంబాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి పరామర్శించారు. దౌలతాఖాన్ మృతి చెందడం బాధాకరం అని, కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు తనవంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగం కల్పించాలని కోరడం జరిగిందని, అధైర్యపడవద్దని ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పురంధర్ కుమార్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, నంద్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి, జిల్లా ఆక్టివిటీ సెక్రటరీ శివ నాగిరెడ్డి, కౌన్సిలర్స్ కలాం భాష, సమద్, షాధిక్ బాషా,మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసన్, రహమతుల్లా, జలీల్, దోలత్ ఖాన్ పోరాట కమిటీ సభ్యులు సోహెల్ రానా, మహబూబ్ బాషా, కాజా హుస్సేన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణంలో జగన్ ఆర్థో హాస్పిటల్ ప్రారంభోత్సవం.

**-ముఖ్య అతిధులుగా పాల్గొన్న టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.**









ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:
నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన జగన్ ఆర్థో హాస్పిటల్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ,శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఆసుపత్రి యాజమాన్యం సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసిన నూతనంగా అధునాతన వైద్య పరికరాలతో అత్యద్భుతంగా నిర్మించిన జగన్ ఆర్థో హాస్పిటల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి , శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. గతంలో కీలకమైన ఆర్థోపెడిక్ సర్జరీలకు మెరుగైన చికిత్స కోసం, సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు నంద్యాల జిల్లా కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో ఆర్థోపెడిక్ సేవలు ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఈ ఆసుపత్రి పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేసారు. అత్యంత ఖరీదైన ఆర్థోపెడిక్ వైద్య సేవలను తక్కువ ధరలో నంద్యాల ప్రజలకు అందిస్తున్న యువ డాక్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు ఆసుపత్రి యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడతగా క్యాన్సర్ బాధితురాలు లక్షమమ్మకు 25 వేల రూపాయలు అందించిన ఎంవీఆర్పీఎస్ నేతలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31: నంద్యాల దేవనగర్ కు చెందిన క్యాన్సర్ బాధితురాలు లక్షమమ్మ 6 రోజులుగా ప్రభుత్వ హాస్పిటల్ లో చేరి,కిడ్నీలు పనిచెయ్యకపోవటంతో డయాలసిస్ చేపించుకుంటున్నారు,ఇంకా క్యాన్సర్ ట్రీట్మెంట్ మొదలు పెట్టలేదు,ఇప్పటికే వివిధ టెస్టులంటూ ఓ చిన్న పేపర్ మీద వ్రాసి ఇస్తే వాటికి 15 నుండి 20 వేల రూపాయలు ఆ నిరుపేదరాలు దాతలు ఇచ్చిన డబ్బు ఖర్చు పెట్టారు. కానీ ప్రభుత్వ అధికారులకు చెప్పినా స్పందన లేదు,స్వయంగా చూసింది లేదు ఎవరిద్వారానో సమాచారం సేకరించుకుంటున్నారు, కానీ ఆ పేదరాలికి సహాయం అందటం లేదు.కానీ మళ్ళీ ఈ రోజు 3వ విడతగా మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి నేతలు 25 వేల రూపాయలను వారిని పర్యవేక్షిస్తున్న బాలు అనే అతనికి ఎం వి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులుబోయ పులికొండన్న, న్యాయసలహాదారులు లాయర్ బోయ సుబ్బరాయుడు,మహిళా సంగం నేత పెద్దక్క,ఉద్యోగ సంగనేత రవి,పట్టణ నేతలు మధు,మల్లికార్జున,నగేష్,నాగర్జునలు అందించారు .ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇప్పటికి మొత్తం దాతల సహకారంతో 50 వేలు,3 నెలలకు సరిపడా సరుకులు,బియ్యం,గ్యాస్,పిల్లలకు బట్టలు,చీరెలు అందించామని,దాతలు ఎవరైనా డైరెక్ట్ గా వెళ్లి వారికే అందివ్వగలరని వారి చిరునామా, నాగులకట్ట దగ్గర,మాజీ కౌన్సిలర్ దత్తుడు (దస్తగిరి)ఇంటి సమీపంలో దేవనగర్.నంద్యాల

# తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ నగర్ లో పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:
రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్,నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ మరియు రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎండి ఫయాజ్ ఆదేశాలతో 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.కాలువల డ్రైనేజి పనిని వార్డు 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు దగ్గర ఉండి పరిశీలించాడు.
నంద్యాల పట్టణ శివారులోని 38వ వార్డు వై.యస్. ఆర్ నగర్ నందు రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎన్ ఎండి ఫరూక్ ఇటీవల డ్రైనేజి పనులకు భూమి పూజ చేశారు.భూమి పూజ చేసిన వారం రోజుల్లోనే వేగంగా డ్రైనేజి పనులను ప్రారంభించారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం తెలుగుదేశం పార్టీ అధికారం కి వచ్చిన కొన్ని నెలల లోపే వైయస్సార్ నగర్ 38వ వార్డు నందు దాదాపు 2కోట్ల రూపాయలతో రోడ్లు మరియు డ్రైనేజి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. అయితే వైయస్సార్ నగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను 38వ వార్డుఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు డ్రైనేజి పనులని దగ్గర ఉండి పరిశీలించారు. న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అద్వర్యంలో వార్డు ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని వార్డు ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. వైయస్సార్ నగర్ ను అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తున్నందుకు తాటికొండ బుగ్గ రాముడు కు వైయస్సార్ నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# ఫామ్ వన్ ఫిల్ చేయుటకు సమయం ఇవ్వాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31: ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పొందుపరిచే ఫామ్ వన్ ఫిల్ చేయుటకు సమయం కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి గారిని రాయలసీమ రీజియన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు దండే దస్తగిరి, ఉమ్మడి జిల్లాల ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.జీ.వి రవీంద్రనాథ్, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లాల పొలిటికల్ అడ్వైజర్ పడకండ్ల సుబ్రహ్మణ్యం కలిసి సమయం ఇవ్వాల్సిందిగా కోరడమైనది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఫామ్ వన్ ఫిల్ చేయుటకు తప్పకుండ సమయం ఇస్తామని తెలిపారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 31: శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి అనుగ్రహం అందరికీ కలగాలని నంద్యాల పట్టణంలోని బంగారం అంగళ్ల వీధిలో ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు అమ్మవారిని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. జగజ్జనని పరమేశ్వరి, దుష్ట శిక్షణకు మరియు శిష్ట రక్షణకు కన్యక రూపంలో అవతరించి, తన అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన అనంతరం అగ్నిప్రవేశం చేశారన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు, ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో అధికారికంగా శుక్రవారం నాడు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పవిత్రమైన సందర్భంలో, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని ఫిరోజ్ తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు ఫిరోజ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, కామిని మల్లికార్జున, గోవింద నాయుడు, బుజ్జి, మోహన్ గుప్తా మరియు దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో విజిబుల్ పోలీసింగ్, సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 31: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం మరియు మధ్యం,ఇసుక,గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా నియంత్రించుటకు,శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా విజిబుల్ పోలిసింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు మరియు వివిద పోలీసు స్టేషన్ ల పరిదిలో గ్రామాలు/పట్టణాలలో సైబర్ క్రైమ్ నేరాలపై విశ్రుతంగా అవగాహన కల్పిస్తూ ఎవరైన సైబర్ నేరగాల్ల వలలో పడి మోసపోతే 1930 నెంబర్ కి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in లో గాని మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి గాని ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. అనంతరం బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ నేరాలు,మహిళలపై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. మరియు సిసి కెమెరాలు ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీకు వ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే 100,112 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

# ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్.

**-వాట్సప్ గవర్నెన్స్ లాంటి ఆలోచన నారా లోకేష్ మదిలో పుట్టిన వినూత్న ఆలోచన.**

**-సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు.**

**-ఈ సేవల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ.**

**-వాట్సప్ గవర్నెన్స్ ని సద్వినియోగం చేసుకోవాలనీ ప్రజలను కోరిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు కు , మంత్రి నారా లోకేష్ కు మంత్రి ఫరూక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారన్నరు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ గారికి యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే తట్టిన వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ బాబు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని.. వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

# పక్కా ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31: పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి పక్కా ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు హౌసింగ్ లోన్ ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాలలో ఫిబ్రవరి 6వ తారీఖున చలో ఎమ్మార్వో కార్యాలయం లో భాగంగా శుక్రవారం నాడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ టీం వెంకటాచల కాలనీలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ టీం పివి నగర్ లో నందమూరి నగర్ మారెమ్మ గుడి ఏరియాలలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు టీం విశ్వ నగర్ గాయత్రి టెంపుల్ మూడు టీం ల ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల అప్లికేషన్ పూరించి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సంఘం నాయకులు సిపిఐ సీనియర్ నాయకులు ఎస్ సలాం ఖాన్ ఏఐటీయూసీ ఆర్గనైజేషన్ సెక్రటరీ బాలకృష్ణ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గోకారి మహిళా సంఘం నాయకులు సుశీలమ్మ. లక్ష్మీదేవి .మున్ని . నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి హుస్సేన్నా. సురేంద్ర. పై ఏరియాలలో అప్లికేషన్ పూరించే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఏపీ రైతు సంఘం పోరాటంతో దిగివచ్చిన పొగాకు ఆలయన్స్ కంపెనీ

**-క్వింటాలుకు 15 నుండి 18 వేల రూపాయలు ఇవ్వాలి. -పొగాకు బేళ్లను సిఆర్ చేసే విధానాన్ని మానుకోవాలి.**
**-ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్.**






ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు జనవరి 31: నన్నూరు గ్రామం సమీపంలో ఉన్న పొగాకు అలయన్స్ కంపెనీ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్ మధుసూదన్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న సిఐటియు మండల అధ్యక్షుడు షాజహాన్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మల్లేష్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలో ఈ సంవత్సరం వేలాది ఎకరాలలో పొగాకు పంటలు వేశారని అయితే పంట చేతికి వచ్చేసరికి పొగాకు కంపెనీల యాజమాన్యం రైతులను వివిధ రకాల పేర్లతో నల్లగా ఉందని తేమ ఎక్కువగా ఉందని చెబుతూ అటువంటి వాటిని" రీ" బెయిళ్ చేసి లేదా నామమాత్రమైన రేటు 7 వేల నుండి 10 వేల వరకు ఇస్తూ బాగా ఉన్న పొగాకు కు 10 వేల నుండి 15500 దాకా రేటు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ రైతులను అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం పొగాకు కంపెనీలు రైతులకు ఆశ చూపి పొగాకు పంట వేస్తే లక్షలాది రూపాయలు ఆదాయం వస్తుందని నమ్మబలికి క్వింటాలుకు 16 నుండి 18 వేలు ఇస్తామని అగ్రిమెంట్ చేసుకుని ఇప్పుడు రైతులకు నష్టదాయకం కలిగించే విధంగా చర్యలు చేపట్టడం దారుణమని విమర్శించారు రైతులు , కౌలు రైతులు ఎకరాకు 80 వేల నుండి లక్ష వరకు ఖర్చుపెట్టి పొగాకు సాగు చేశారని దిగుబడి ఎకరాకు 8 నుండి 10 కింటాలు వస్తుందని అన్నారు కంపెనీ యాజమాన్యం రేటు 7 నుండి 15 వేల మధ్యలో వేస్తున్నారని దీనివల్ల రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాక లబోదిబోమంటున్నారని అన్నారు కంపెనీ యాజమాన్యం గత సంవత్సరం16 -18 వేల రూపాయలు క్వింటాలకు ఇచ్చారని ఈ సంవత్సరం ఏకంగా 4 నుండి.7 వేల రూపాయలు తగ్గించడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ఆలయన్స్ యాజమాన్యం క్వింటాలుకు 15 నుండి 18 వేల రూపాయలు రేటు వేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పొగాకు రైతులను కూడగట్టి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం పొగాకు కంపెనీ యాజమాన్యం రావడంతో ఆయనతో రైతు సంఘం బృందం మాట్లాడి రైతుల డిమాండ్లను వివరించారు. ఆయన స్పందించి ఈరోజు నుండి సాధ్యమైనంత వరకు 15 వేల రూపాయలు నుండి రేటు తగ్గకుండా చూస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రైతు గిడ్డయ్య దస్తగిరి దానమయ్య సిద్దయ్య సంజీవ బజీర్ మాసుం భాష భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల సమస్యల పరిష్కారం కొరకై 48 గంటల నిరాహార దీక్షలును జయప్రదం చేయండి.



ఆంధ్ర ప్రగతి పాణ్యం జనవరి 31: మండల పరిధిలోని ప్రజా, రైతు, విద్యార్థుల సమస్యల కొరకై ఫిబ్రవరి 10 11 వ తారీఖున రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని దీక్షలకు సంబంధించిన కరపత్రాలను స్థానిక గిరిజన బాలుర వసతి గృహం నందు విద్యార్థులతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ( ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి కె. అరుణ్ కుమార్, సమాజ్వాది పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పి. శివ కృష్ణ యాదవ్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నంద్యాల జిల్లా అధ్యక్షులు వనం వెంకటాద్రి లు మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు ఉన్నది. అయితే ఇక్కడ అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలో ఉన్నది. ఈ మండలంలో జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఉన్నారు. కానీ ఇక్కడ సరైన ప్రోత్సాహం లేదు. మరియు విద్యకు పెద్ద పీట వేయాల్సిన ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఈ మండల పరిధిలో ఎన్నో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలలకు ప్రహరి గోడలు లేవు. అలాగే రైతులకు ధాన్యం ఆరపోసుకోవటానికి మార్కెట్ యార్డ్ ను పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మద్దయ్య, వాల్మీకి సంఘం నాయకుడు వెంకట్ నాయుడు,విద్యార్థులు రాజేష్ శివ నాయక్, రవి నాయక్, హేమంత్ నాయక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మీతో డిబేట్ కు నేను సిద్ధం.! మీరు సిద్ధమా..?

## -ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సవాల్.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జనవరి 31:
ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నిన్న కొందరు వైసీపీ వాళ్లు మాట్లాడిన మాటలపై రేపు డెబిట్ కి మేము సిద్ధం దమ్ముంటే మీరు రెడీగా ఉండండి అంటూ సవాల్ విసిరిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మీరు ఏదైనా ఆధారాలతో డెబిట్ కు రెడీగా ఉండండి మీ ఇంటి దగ్గరే డెబిట్ కి మేము సిద్ధం..వైసిపి నాయకులు ప్రభుత్వం పోయాక ఏం చేయాలో అర్థం కాక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు.తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవి, వాటిలో ఎన్ని చేశారో కూడా అవగాహన లే దు వైసిపి నాయకులకువైసిపి నాయకులు నిద్రపోయి కళ్ళు మూసుకొని మాట్లాడుతున్నారు.ప్రభుత్వం వచ్చిన తక్కువ కాలంలోనే సూపర్ సిక్స్ లోని హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ వస్తున్నాంముఖ్యంగా పెన్షన్లు గతంలో కంటే పెంచి ఇవ్వడం జరిగింది.మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవన్నీ వైసిపి నాయకులకు కనబడటం లేదా వైసిపి నాయకులు కేవలం డైవర్షన్ పాలిటిక్స్ కు అలవాటు పడ్డారుఒక అబద్ధాన్ని పదే పదె చెప్పినా అది అబద్ధమే అవుతుంది తప్ప నిజం అవ్వదు.అర్థతను మరిచి మాట్లాడితే ఊరుకోముతెలుగుదేశం పార్టీలో ఇంకా క్రమశిక్షణ ఉంది కాబట్టే మీరు మాట్లాడగలుగుతున్నారు.లోకేష్ అన్న గత ప్రభుత్వానికి మనకు తేడా ఉండాలని చెప్పడం జరిగిందియువత మంచిదారిలో నడవాలి, ఉద్యోగాలు, పరిశ్రమలు రావాలని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారు.విదేశీ విద్య పేరుతో గత ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి ఎంత మంది విద్యార్థులను విదేశాలకు పంపించారు.వైసిపి నాయకులు కేవలం కక్ష సాధింపు రాజకీయాలు మాత్రమే చేశారు తప్ప ఎక్కడ ఒక అభివృద్ధి కూడా లేదు.లోకేష్ అన్న ను యువ గళం పాదయాత్రలో చాలా ఇబ్బందులు పెట్టారు. అందుకే ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలు మీరు ప్రతిపక్షాని కూడా పనికిరానివారని పక్కన పెట్టేశారు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు నిన్న కొందరు వైసీపీ వాళ్లు మాట్లాడిన మాటలపై రేపు డెబిట్ కి మేము సిద్ధం దమ్ముంటే మీరు రెడీగా ఉండండి అంటూ సవాల్ విసిరిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మీరు ఏదైనా ఆధారాలతో డెబిట్ కు రెడీగా ఉండండి మీ ఇంటి దగ్గరే డెబిట్ కి మేము సిద్ధం...వైసిపి నాయకులు ప్రభుత్వం పోయాక ఏం చేయాలో అర్థం కాక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు.తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవి, వాటిలో ఎన్ని చేశారో కూడా అవగాహన లే దు వైసిపి నాయకులకువైసిపి నాయకులు నిద్రపోయి కళ్ళు మూసుకొని మాట్లాడుతున్నారు.ప్రభుత్వం వచ్చిన తక్కువ కాలంలోనే సూపర్ సిక్స్ లోని హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ వస్తున్నాం.ముఖ్యంగా పెన్షన్లు గతంలో కంటే పెంచి ఇవ్వడం జరిగింది.మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవన్నీ వైసిపి నాయకులకు కనబడటం లేదా వైసిపి నాయకులు కేవలం డైవర్షన్ పాలిటిక్స్ కు అలవాటు పడ్డారుఒక అబద్ధాన్ని పదే పదె చెప్పినా అది అబద్ధమే అవుతుంది తప్ప నిజం అవ్వదు అన్నారు.




అర్థతను మరిచి మాట్లాడితే ఊరుకోముతెలుగుదేశం పార్టీలో ఇంకా క్రమశిక్షణ ఉంది కాబట్టే మీరు మాట్లాడగలుగుతున్నారు.లోకేష్ అన్న గత ప్రభుత్వానికి మనకు తేడా ఉండాలని చెప్పడం జరిగిందియువత మంచిదారిలో నడవాలి, ఉద్యోగాలు, పరిశ్రమలు రావాలని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారు.విదేశీ విద్య పేరుతో గత ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి ఎంత మంది విద్యార్థులను విదేశాలకు పంపించారు.వైసిపి నాయకులు కేవలం కక్ష సాధింపు రాజకీయాలు మాత్రమే చేశారు. తప్ప ఎక్కడ ఒక అభివృద్ధి కూడా లేదు.లోకేష్ అన్న ను యువ గళం పాదయాత్రలో చాలా ఇబ్బందులు పెట్టారు. అందుకే ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలు మీరు ప్రతిపక్షాని కూడా పనికిరానివారని పక్కన పెట్టేశారు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో క్రీడాకారులకు కావలసినటువంటి అన్ని సౌకర్యాలను కల్పించి క్రీడాకారులలో ఉన్నటువంటి ప్రతిభను దేశ స్థాయిలో, ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లడానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. రవి నాయుడుని క్రీడారంగానికి చెందిన వ్యక్తులు కలిసి శాలువా కల్పి సన్మానించారు.మైలేరి మల్లయ్య మాట్లాడుతూ.. వైయస్సార్సీపి పార్టీ అవినీతి పునాదుల మీద పుట్టిన పార్టీ అని వైసిపి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వర్ణించినట్టు ఉందని తెలియజేశారు. గత ఐదు సంవత్సరాల వైఎస్ఆర్సిపి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి వైపు ఇప్పుడిప్పుడే ప్రయత్నిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారని తెలియజేశారు. త్వరలో ఏదైతే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేసి తీరుతామని తెలియజేశారు.అభివృద్ధితో పాటు, సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తామని, కూటమి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి చేస్తూ ఉంటే ఓర్వలేని వైసిపి నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారి మాటలను నమ్మే పరిస్థితులు ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలు లేరని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ పదవుల కోసము, అధికారం కోసమో కూటమిలో లేరని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిరుద్యోగ యువత కోసం పార్టీ వ్యక్తిగత ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని నరేంద్ర మోడీ తో, నారా చంద్రబాబు నాయుడు తో కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో పవన్ కళ్యాణ్ ముఖ్య పాత్ర వహించారని తెలియజేశారు. ఆళ్లగడ్డలో అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నాయని, పవన్ కళ్యాణ్ ఆళ్లగడ్డకు వచ్చి చూడమని చెబుతున్నారు రాబోయే రోజుల్లో తప్పకుండా పవన్ కళ్యాణ్ ని ఆళ్లగడ్డకు తీసుకొస్తామని, పవన్ కళ్యాణ్ ఆళ్లగడ్డకు వస్తే భవిష్యత్తు రాజకీయాలలో వైసీపీ నాయకులకు డిపాజిట్లు కూడా రావని తెలియజేశారు. ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని తెలియజేశారు. వైసీపీ నాయకుల మైండ్ గేమ్ ఆడుతున్నారని, కూటమి ఐక్యతను విడదీయాలని వైసిపి ప్రయత్నిస్తుందని, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.

# ఇరిగేషన్ అధికారులపై మంత్రి ఆనం తీవ్ర ఆగ్రహం

### హాఫ్‌మైండ్‌తో పనులు చేయొద్దని సూచన



అమరావతి,జనవరి31ఆంధ్ర ప్రగతి: ఒఇరిగేషన్ అధికారులపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2058వ సంవత్సరం లోపు తాగునీటిని అందించాలనే లక్ష్యంతో అమృతధార పథకం చేపట్టినట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా 46 మండలాల్లోని గ్రామాలకు తాగునీరు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అమృతధార పథకం కోసం రూ.8400 కోట్ల నిధులు విడుదల చేసినట్లు గుర్తుచేశారు. అమృతధార పథకం కోసం డీపీఆర్‌లు సిద్ధం చేయడంలో ఇరిగేషన్ అధికారులు వైఫల్యం చెందారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టంగా లేని రిపోర్ట్ ప్రభుత్వానికి అధికారులు ఇచ్చారని.. ఇలాంటి ధోరణిని వారు వెంటనే మార్చుకోవాలని హెచ్చరించారు. హాఫ్ మైండ్ వర్క్ చేయొద్దని మందలించారు. అధికారులు పనిలో నిమగ్నమై సరైన డీపీఆర్ పంపించాలని అన్నారు. అధికారులకు తెలిసిందే రూల్ అనేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు ఇచ్చే రిపోర్ట్‌పై శనివారం క్యాబినెట్‌లో తాను వివరించాల్సి ఉంటుందని అన్నారు. సమగ్రత లేని రిపోర్ట్‌తో ప్రాజెక్ట్ పనులు మధ్యలో ఆగిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రాజెక్ట్‌లను పరిశీలించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు సరిగా వినియోగించుకోకపోతే వృథా అవుతాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. గ్రామీణ వ్యవస్థను మెరుగు పరచడం, శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించడం అమృతధార పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం కేంద్ర పథకాలు, అవకాశాలను ఉపయోగించుకోకుండా నిర్లక్ష్యం చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకం ప్రణాళికను ప్రారంభించిందని అన్నారు. గ్రామాల్లో కొళాయిలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించాలనేది తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఈ పథకం విజయవంతం చేసేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. ఎక్కడైతే పెద్ద రిజర్వాయర్లు, ప్రాజెక్టులు ఉన్నాయో అక్కడ అమృతధార పథకం ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వం ప్రణాళిక అని వివరించారు. సోమశిల నుంచి 23మండలాలు, కండలేరు ప్రాజెక్ట్ నుంచి మరో 23మండలాలకు తాగునీరు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. రూ.8, 400 కోట్ల నిధులతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 46మండలాలకు 2058 సంవత్సరానికి లక్ష్యంగా పెట్టుకుని తాగు నీరు ఇస్తామని అన్నారు. సోమశిల నుంచి 1.5 టీఎంసీలు, కండలేరు నుంచి 2.6 టీఎంసీలు ఉపయోగించుకుంటామని చెప్పారు. పాత రిజర్వాయర్లు తొలగించి.. వాటి స్థానంలో కొత్తవి నిర్మిస్తామని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగకుండా గత జగన్ ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేశారని... ఇప్పుడు మళ్లీ ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభించామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు

### ఒక్కరోజే 11వందలు పెరిగి రూ.84,900కి చేరిక

న్యూఢిల్లీ,జనవరి31ఆంధ్ర ప్రగతి: బంగారం ధర పరుగులు పెడుతోంది. పెళ్లిళ్ల సీజన్ మొదలైన వేళ ప్రజలకు షాక్ ఇస్తోంది. పుస్తెలు చేయించడం కూడా కష్టమే అన్న తీరులో ధరలు దౌడు తీస్తున్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం ధర సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఈ ఒక్క రోజులోనే రూ.1100 పెరిగి దేశ రాజధాని దిల్లీలో రూ.84,900కి చేరింది. దేశీయంగా కొనుగోళ్ల మద్దతు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం ధరలు రెక్కలు రావడానికి కారణమని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ పేర్కొంది. దేశీయంగా జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.79,390 ఉండగా.. నెల చివరకు రూ.5,510 మేర పెరగడం గమనార్హం. అటు కిలో వెండి ధర సైతం రూ.95 వేలు దాటింది. గురువారం వెండి కిలో రూ.94,150గా ఉండగా.. ఒక్కరోజులో ఏకంగా రూ.850 పెరిగింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర 2800 డాలర్ల మార్కు దాటి ఇంట్రాడేలో 2859 డాలర్లకు ఎగబాకింది. అదే సమయంలో మన రూపాయి బలహీనంగా ఉండడం బంగారం ధర పెరుగుదలకు కారణమని అనలిస్టులు చెబుతున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఇప్పటికే భారీగా క్షీణించింది. దీన్ని అడ్డుకొనేందుకు, బంగారం దిగుమతులను నిరుత్సాహ పరిచేందుకు దిగుమతి సుంకాన్ని వచ్చే బ్జడెట్లో పెంచుతారనే అభిప్రాయం వ్యాపార వర్గాల్లో ఉంది. అందువల్ల ధర మరింత పెరుగుతుందనే అంచనాతో కొనుగోలు చేసి ఉంచుతున్నారని అనలిస్టులు చెబుతున్నారు. ఒకవేళ ఎలాంటి మార్పులూ లేకపోతే బంగారం ధరలు దిగి రావొచ్చు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. మెక్సికో, కెనడా, చైనా వంటి దేశాలపై టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరిస్తుండడంతో వాణిజ్య యుద్ధ భయాలు ఉన్నాయి. ఇవి కూడా పసిడి ధర పెరిగేందుకు కారణం కావొచ్చని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.

# ప్రోత్సాహం అందితే జాతీయ అంతర్జాతీయ పథకాలు తెచ్చే సత్తా మన క్రీడాకారులకు ఉంది.

### - టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, శాప్ చైర్మన్ రవి నాయుడు.










ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:
నంద్యాల నియోజకవర్గంలో క్రీడాకారుల కోసం క్రీడా సామాగ్రి, స్టేడియానికి మరమ్మత్తులు,మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక ట్రైనింగ్ కల్పించాలని తదితర అంశాలపై శాప్ చైర్మన్ రవి నాయుడు ని కోరిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్. గత వైసీపీ పాలకులు క్రీడాకారంగాన్ని నిర్వీర్యం చేస్తూ మౌలిక వసతులు కల్పించకుండా సరైన శిక్షణ అందించకుండా క్రీడాకారులను ప్రోత్సహించకపోవడంతో క్రీడా పోటీల్లో పాల్గొనాలంటే క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా నంద్యాల పట్టణానికి విచ్చేసిన శాప్ చైర్మన్ ఏ. రవి నాయుడు ని తెలుగుదేశం పార్టీ నంద్యాల కార్యాలయంలో ఘనంగా స్వాగతించి సత్కరించిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ మరియు శాప్ చైర్మన్ రవి నాయుడు తో కలిసి జిల్లా స్పోర్ట్స్ అకాడమీ డి.ఎస్.ఎ కార్యాలయాన్ని సందర్శించి జిల్లా క్రీడా అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో శాప్ చైర్మన్ రవి నాయుడుతో మాట్లాడుతూ నంద్యాలలో ప్రతిభ గల క్రీడాకారులకు కొదవే లేదు, సరైన ప్రోత్సాహం అందితే జాతీయ అంతర్జాతీయ పథకాలు తెచ్చే సత్తా నంద్యాల క్రీడాకారులకుఉందన్నారు.నంద్యాల నియోజకవర్గంలో క్రీడాకారుల కోసం క్రీడా సామాగ్రి, స్టేడియానికి మరమ్మత్తులు,మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక ట్రైనింగ్ కల్పించాలని తదితర అంశాలపై ఛైర్మన్ కు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అనంతరం చైర్మన్ మరియు జిల్లా క్రీడా అధికారులతో కలిసి ఇండోర్ స్టేడియం ప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా క్రీడా అధికారులు సిబ్బంది, క్రీడాకారులు, కోచ్ లు, ట్రైనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయండి

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.







ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 31:
స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అంతర్జాతీయ సహకార సంవత్సరంలో చేపట్టాల్సిన అంశాలపై సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, పర్యావరణ అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఐక్యరాజ్యసమితి అధికారికంగా 2025 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం గా (ఐవైసి) సహకార సంస్థ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే నినాదంతో నెలవారి లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఈ మేరకు జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఐవైసీ స్టేట్ అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం స్థిరమైన అభివృద్ధిని నడిపించడంలో, గ్లోబల్ సవాళ్ళను పరిష్కరించడంలో సహకార సంఘాలు కీలకమైన పాత్రను పోషిస్తాయన్నారు. జనవరి మాసంలో సహకార విలువలను స్వీకరించే సంవత్సరంగా ప్రారంభిస్తూ అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సహకార క్యాలెండర్ ప్రకారం నెలకు ఒక నినాదంతో అంతర్జాతీయ సహకార ముఖ్య అంశాలు, లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, వాతావరణ చర్యలు, తదితర ఏడు సిద్ధాంతాలతో సత్వరమైన, సమ్మిళిత అభివృద్ధి, ఉత్పత్తులు, సేవల సమృద్ధిని సాధించడమే సహకార సంఘాల లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఇందుకు పశు సంవర్ధకం, వ్యవసాయం, పంచాయతీరాజ్, మత్స్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, సహకార బ్యాంకులు, జిల్లా పరిషత్, సివిల్ సప్లైస్ తదితర శాఖలు సహకర సంఘాల అభివృద్ధికి దోహదపడేలా కృషి చేయాలని సూచించారు.అనంతరం కోపరేటివ్ సొసైటీ బ్యాంకు ద్వారా ఐదు మంది రైతులకు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు చొప్పున పంట రుణాలు చెక్కులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు.

# అధిక పనిగంటలో ఆరోగ్య సమస్యలు

## మానసిక రుగ్మతలకు దారితీసే ప్రమాదం స్పష్టం చేసిన ఆర్థిక సర్వే

న్యూఢిల్లీ, జనవరి31ఆంధ్ర ప్రగతి : ఉద్యోగుల పని గంటల పెంపు అంశంపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఆర్థిక సర్వే కీలక వివరాలు వెల్లడించింది. వారానికి 60 అంతకంటే ఎక్కువ గంటలు పని చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపింది. ఆఫీసులో రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం గడుపుతున్న ఉద్యోగుల్లో మానసిక రుగ్మతలు ఏర్పడే అవకాశమున్నట్లు ఆర్థిక సర్వే పేర్కొంది. ఉద్యోగులు వారానికి 90 గంటలు పనిచేయాలని ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలతో దేశ వ్యాప్తంగా 'పని గంటలపై' చర్చ మొదలైంది. పలువురు ఉద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, సినీనటులు దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్కడికి కొన్ని రోజుల తర్వాత ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కూడా పలుమార్లు ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటల చొప్పున పని చేయాలన్నారు.



పారిశ్రామికవేత్తలు, టెక్ సీఈవోలు కూడా దీనిపై స్పందిస్తూ భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తపర్చారు. అప్పుడప్పుడూ ఈ తరహా వాదనలు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా ఆర్థిక సర్వే వారి వ్యాఖ్యలను తప్పుబట్టినట్లయింది. సాధారణంగా ఉత్పాదకతకు పని గంటలనే కొలమానంగా పరిగణిస్తుం టారు. అంటే ఎంత ఎక్కువ సమయం పని చేస్తే.. రిజల్ట్ అంత ఎక్కువగా వస్తుందని భావిస్తుంటారు. అయితే, డబ్ల్యూహెచ్‌వో, ఐఎల్‌ఓ సంస్థల అధ్యయనాల ప్రకారం.. వారానికి 55 నుంచి 60 పని గంటలు దాటితే సదరు ఉద్యోగి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మానసికంగా కుంగిపోయే అవకాశముంది. ఇదే విషయాన్ని 2024-25 ఆర్థిక సర్వే కూడా స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మానవుడి మెదడు, మనసుపై సపియన్ ల్యాబ్స్ సంస్థ చేసిన పరిశోధనను ఆర్థిక సర్వే ఉటంకించింది. ఎవరైతే కార్యాలయాల్లో రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పని చేస్తారో వారి మానసిక స్థితి, సాధారణ సమయం పని చేసేవారి కన్నా 100 పాయింట్లు తక్కువగా ఉంటుందట. మరోవైపు ఆఫీసు వాతావరణం, సహోద్యోగులతో సత్సంబంధాలు కూడా ఉత్పాదకతను ప్రభావితం చేస్తాయని ఆర్థిక సర్వే తెలిపింది. నెలకు కనీసం రెండు, మూడు రోజులు కుటుంబ సభ్యులు, బంధువులతో గడపడం వల్ల ఉద్యోగుల్లో ఒత్తిడి, మానసిక సమస్యలు తొలగి.. మెరుగైన జీవనశైలి సాధ్యపడుతుందని ఆర్థిక సర్వే పేర్కొంది. డబ్ల్యూహెచ్‌వో వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగులపై ఒత్తిడి, ఆందోళ కారణంగా భారీ నష్టం వాటిల్లే ప్రమాదాన్ని ఆర్థిక సర్వే ప్రస్తావించింది.

# ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు



న్యూఢిలీ జనవరి31ఆంధ్ర ప్రగతి : బంగారం ధర పరుగులు పెడుతోంది. పెళ్లిళ్ల సీజన్ మొదలైన వేళ ప్రజలకు షాక్ ఇస్తోంది. పుస్తెలు చేయించడం కూడా కష్టమే అన్న తీరులో ధరలు దౌడు తీస్తున్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం ధర సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఈ ఒక్క రోజులోనే రూ.1100 పెరిగి దేశ రాజధాని ఢిల్లీలో రూ.84,900కి చేరింది. దేశీయంగా కొనుగోళ్ల మద్దతు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం ధరలు రెక్కలు రావడానికి కారణమని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ పేర్కొంది. దేశీయంగా జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.79,390 ఉండగా.. నెల చివరకు రూ.5,510 మేర పెరగడం గమనార్హం. అటు కిలో వెండి ధర సైతం రూ.95 వేలు దాటింది. గురువారం వెండి కిలో రూ.94,150గా ఉండగా.. ఒక్కరోజులో ఏకంగా రూ.850 పెరిగింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర 2800 డాలర్ల మార్కు దాటి ఇంట్రాడేలో 2859 డాలర్లకు ఎగబాకింది. అదే సమయంలో మన రూపాయి బలహీనంగా ఉండడం బంగారం ధర పెరుగుదలకు కారణమని అనలిస్టులు చెబుతున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఇప్పటికే భారీగా క్షీణించింది. దీన్ని అడ్డుకొనేందుకు, బంగారం దిగుమతులను నిరుత్సాహ పరిచేందుకు దిగుమతి సుంకాన్ని వచ్చే బ్జడెట్లో పెంచుతారనే అభిప్రాయం వ్యాపార వర్గాల్లో ఉంది. అందువల్ల ధర మరింత పెరుగుతుందనే అంచనాతో కొనుగోలు చేసి ఉంచుతున్నారని అనలిస్టులు చెబుతున్నారు. ఒకవేళ ఎలాంటి మార్పులూ లేకపోతే బంగారం ధరలు దిగి రావొచ్చు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. మెక్సికో, కెనడా, చైనా వంటి దేశాలపై టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరిస్తుండడంతో వాణిజ్య యుద్ధ భయాలు ఉన్నాయి. ఇవి కూడా పసిడి ధర పెరిగేందుకు కారణం కావొచ్చని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.

# అప్రకటిత నేరస్థులుగా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు

### ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆసక్తికర మలుపు

### న్యాయస్థానంను ఆశ్రయించే అవకాశం?



హైదరాబాద్ జనవరి31ఆంధ్ర ప్రగతి : : సంచలనం రేపుతున్న ఫోన్ల అక్రమ ట్యాపింగ్ కేసు దర్యాప్తు ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. తప్పించుకు తిరుగుతున్న నిందితులపై ఒత్తిడి పెంచేందుకు పోలీసులు మరో ప్రయత్నం ప్రారంభించారు. ప్రొక్లెయిమ్డ్ అఫెండర్ అంటే ప్రకటిత నేరస్థుడు అస్త్రాన్ని ప్రయోగించే దిశగా కార్యాచరణను ఆరంభించారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దర్యాప్తును ముందుకు సాగనీయకుండా తప్పించుకు తిరుగుతున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావుతోపాటు మరో కీలక నిందితుడు శ్రవణ్‌రావును ప్రకటిత నేరస్థులుగా నిర్ధారించే దిశగా కసరత్తు చేపట్టారు. గతేడాది మార్చి 10న పంజాగుట్ట ఠాణాలో కేసు నమోదైన వెంటనే విదేశాలకు పారిపోయిన వారిద్దరు విచారణను ఎదుర్కోకుండా తప్పించుకు తిరుగుతున్నారు. వారిపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీ చేయించే దిశగా పోలీసులు ప్రారంభించిన పక్రియను అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. తమ పాస్‌పోర్టులను రద్దు చేయొద్దంటూ విదేశీ వ్యవహారాల శాఖ వద్ద దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. దర్యాప్తు ముందుకు సాగాలన్నా.. ఈ దందాలో రాజకీయ నేతల ప్రమేయంపై ఆధారాలు బహిర్గతం కావాలన్నా వారిని విచారించాల్సిన అవసరమేర్పడిందని పోలీసులు పేర్కొంటున్నారు. వారిని ఎప్పటిలోగా అరెస్ట్ చేస్తారంటూ న్యాయస్థానం ప్రశ్నించిన నేపథ్యంలో అందుబాటులో ఉన్న అన్ని మార్గాలపై పోలీసులు దృష్టి సారించారు. విచారణకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న ఎవరినైనా ప్రొక్లెయిమ్డ్ అఫెండర్లుగా గుర్తించేందుకు పోలీసులు ముందుగా న్యాయస్థానం అనుమతి పొందాలి. పోలీసులది సరైన చర్యగా న్యాయస్థానం భావిస్తే తొలుత ఒక ఉత్తర్వు జారీ చేస్తుంది. దాని ప్రతులను నిందితుడి నివాసప్రాంతంతోపాటు బహిరంగ ప్రదేశాల్లో అతికిస్తారు. కొన్ని సందర్భాల్లో దినపత్రికల్లోనూ ప్రకటన ఇస్తారు. ఆ ఉత్తర్వు వెలువరించిన 30 రోజుల్లోగా నిందితుడు న్యాయస్థానం ఎదుట హాజరు కావాలి. రాకపోతే అప్పుడు ఆ నిందితుడిని ప్రొ÷-లకెయిమ్డ్ అఫెండర్‌గా న్యాయస్థానం గుర్తిస్తుంది. అలాంటి వారిని సాధారణ పౌరులెవరైనా సరే పట్టుకొచ్చి పోలీసులకు అప్పగించొచ్చు. అలాంటి నిందితుల ఆస్తుల్ని బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 85 కింద పోలీసులు జప్తు చేసే అవకాశముంటుంది.

# నేను కొడితే మామూలుగా ఉండదు



- గట్టిగా కొట్టడం అలవాటు
- కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రాష్ట్రం దివాళా
- అప్పడే కరెంట్ కోతలు..నీటి సమస్యలు
- ప్రాజెక్టులను పూర్తిగా పండబెట్టారు
- గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారు
- వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు
- నేను చెప్పినా వినకుండా
- కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు
- జహీరాబాద్ బిఆర్‌ఎస్ నేతల
- భేటీలో కెసిఆర్ ఘాటు వ్యాఖ్యలు

గజ్వేల్, జనవరి31ఆంధ్ర ప్రగతి : తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్‌ఎస్ నేతల సమావేశంలోబీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్‌ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్‌ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదని దుయ్యబట్టారు.

# అసెంబ్లీకి రా నువ్వో నేనో తేల్చుకుందాం



### మొగిలిగిద్ద సభలో నిప్పులు చెరిగిన సిఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణను అప్పులకుప్పగా చేసిన ఘనుడు
- పదేళ్లలో 7లక్షల కోట్లు అప్పు చేసి..దనిక రాష్ట్రమని అబద్ధాలు
- ఫామ్‌హౌజ్ జీవితంతో ప్రజలకు సంబంధాలు తెగిపోయాయి
- ఎవరేం చేశారో లెక్కలు చెప్పడానికి నేను సిద్ధం
- టిక్‌టాక్ లైకులతో సంబరపడి పోతున్న కెసిఆర్

రంగారెడ్డి జనవరి31ఆంధ్ర ప్రగతి : ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రపై ఏడు లక్షల కోట్లు అప్పు పెట్టిన కెసిఆర్, చెల్లని వేయిరూపాయిల నోటు లాంటి వాడని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ రద్దయిన వెయ్యి నోటు లాంటి వారు.. ఆయనకు విలువలేదు. ఫామ్‌హౌస్‌లో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయి. ఇప్పుడు మెదడు కూడా సరిగా పనిచేయడం లేదని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలు తిరస్కరించినా భారాస మారలేదు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. గట్టిగా కట్టె పట్టుకుని నిలబడలేడు...గంభీరంగా గమనిస్తున్నారట..ఆయన కొడుకును, అల్లుడిని అచ్చోసిన ఆంబోతుల్లా వదిలారు...అంటూ ఘాటు విమర్శలు చేశారు. రూ.7లక్షల కోట్లు అప్పు చేసి 2023లో మాకు అప్పగించారు. గత ప్రభుత్వం రూ.18వేల కోట్లే రుణమాఫీ చేసింది. గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మేం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం. ఫామ్‌హౌస్‌లో ఉండి సోది చెప్పటం కాదు.. అసెంబ్లీకి రండి.. లెక్కలు చెబుతాం. ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో శాసనసభలో పెడతాం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి, నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. రైతు భరోసా ఎగ్గొడతారని కేసీఆర్ చెబుతున్నారు. మీలాగా మాట తప్పే వ్యక్తిని కాదు. దళితులకు 3 ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని అనేక హామీలు ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్‌ది. పదేళ్లు పాలించి ప్రజల దగ్గరకు వెళ్తే పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి.. ఇక్కడి ప్రాజెక్టులను పండబెట్టారని విమర్శలు గుప్పించారు. భారాస పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చాం. సోషల్ మీడియాలో నాకంటే ఎక్కువ లైక్‌లు వచ్చాయంటు న్నారు. కేంద్రమంత్రి, సీఎంగా చేసిన కేసీఆర్ సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరపడుతున్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొంటే. మీరో.. నేనో తేల్చుకుందాం. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారు. ఎవరూ బాధపడటం లేదు. రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ రూ.10లక్షలు, రైతు భరోసా పథకాలు అమలు చేస్తున్నాం' అని సీఎం వివరించారు. తెలంగాణను ధనిక రాష్ట్రంగా మార్చినట్లు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను విమర్శించారు. తెలంగాణను అప్పుల గండం నుంచి గట్టెక్కించినట్లు ధ్వజమెత్తారు. 2023లో మా వద్దకి రూ.7 లక్షల కోట్లు అప్పు చేయడంతో వచ్చిన తెలంగాణ ప్రభుత్వం, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం రూ.18వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసింది. ఈ రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి లెక్కలు చెబుతారని నమ్ముతుంటే, ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజం చెప్పాలి. అసెంబ్లీకి రమ్మని, రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్ రూమ్ ఇళు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్ కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉందన్నారు. అంతేకాకుండా..'అసెంబ్లీ ఎన్నికలను అడ్డు పెట్టుకుని రైతు బంధు ఎగ్గొట్టిన చరిత్ర కేసీఆర్‌ది. ఆయన ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో వేశాం. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ కేవలం రూ.18వేల కోట్లు మాత్రమే. ఇందులో మిత్తికి పోగా నికరంగా ఆయన చేసిన రుణమాఫీ కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ ఫాం హౌస్ కు వచ్చినోళ్లకు చోద్యం చెప్పుడు కాదు.. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం.. రైతుల జాబితాతో సహా మేం చేసిన రుణమాఫీ లెక్కలు చూపిస్తాం.. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు..








# ఫిబ్రవరి నుంచి ప్రశాంత్ నీల్‌తో ఎన్టీఆర్ సినిమా

యంగ్ టైగర్ ఎన్టీఆర్, స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై దేశ, విదేశాల్లో ఆసక్తి నెలకొంది. కెజిఎఫ్, సలార్ వంటి బ్లాక్‌బస్టర్‌ల తర్వాత ప్రశాంత్ నీల్ తెరకెక్కించబోయే ఈ సినిమాను 2026 జనవరి 9న విడుదల చేయాలని మేకర్స్ మొదట ప్లాన్ చేశారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా షూటిం గ్ ఫిబ్రవరిలో ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో హృతిక్ రోషన్‌తో కలిసి వార్ 2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇక ఎన్టీఆర్, నీల్ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ఇంకా పూర్తయ్యే దశలో ఉన్నాయి.సినిమా షూటింగ్‌ను ఫిబ్రవరి నుంచి ప్రారంభించి, అక్టోబర్ లేదా నవంబర్ లో పూర్తిచేయాలని ప్లాన్ చేస్తున్నారు. కానీ ప్ర శాంత్ నీల్ సినిమా చిత్రీకరణకు ఎక్కువ సమ యం తీసుకుంటాడు. గత చిత్రాల అనుభవాన్ని పరిశీలిస్తే సినిమా పూర్తవడానికి మరో 10, -12 నెలలు పట్టే అవకాశం ఉంది. అందుకే, 2026 సంక్రాంతికి ఈ ప్రాజెక్ట్ రావడం కష్టమేనని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రుక్మిణి వసంత్ కథానాయికగా నటించనున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో మలయాళ స్టార్ టోవినో థామస్, బిజు మీనన్‌లు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# సమ్మర్ బరిలో విశ్వంభర

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర' టాలీవుడ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు సృష్టిస్తోంది. ఈ సినిమాను దర్శకుడు వశిష్ఠ డైరెక్ట్ చేస్తుండగా పూర్తి సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. దీంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు రిలీజ్ చేస్తారా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమాను తొలుత సంక్రాంతి 2025 కానుకగా రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేసింది. కానీ 'గేమ్ ఛేంజర్' రిలీజ్ కోసం ఈ మూవీ రిలీజ్ డేట్‌ను వాయి దా వేశారు. ఇక ఇప్పుడు సమ్మర్ బరిలో ఈ సినిమాను తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నారట.ఈ సినిమాకు సంబంధించిన మేజర్ షూటింగ్ పార్ట్ పూర్తి అయింది. ఇప్పటికే ఈ సినిమాకు భారీ బడ్జెట్ అవుతుండటంతో ఈ చిత్ర డిజిటల్ రైట్స్‌ను భారీ రేటుకు అమ్మాలని మేకర్స్ చూస్తున్నారట. ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్ రైట్స్ కోసం అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ముందుకు వచ్చాయి. ఇప్పుడు జీ స్టూడియోస్ కూడా విశ్వంభర చిత్ర యూనిట్‌తో చర్చలు జరుపుతోందట. ఒక్కసారి యూవీ క్రియేషన్స్ ఈ డీల్‌ను పూర్తి చేయగానే 'విశ్వంభర' రిలీజ్ డేట్‌ను ప్రకటించడం ఖాయమని అంటున్నారు.



# నాకు పద్మభూషణ్ రావడం ఆలస్యం అయ్యింది అన్నారు : బాలకృష్ణ

తెలుగు నటుడు నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కిన విషయం తెలిసిందే. రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించింది. సినీ రంగంలో ఆయన చేసిన కృషికి గాను బాలయ్యను కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డుతో సత్కరించింది. ఇక బాలయ్యకు పద్మా రావడంతో సినీ ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా శు భాకాంక్షలు విషెస్ తెలుపుతున్నారు. అయితే పద్మా అవార్డుని ప్రకటించడంపై బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ట్రస్ట్ యాజమాన్యం బాలకృష్ణని సత్కరించింది.ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. నాకు పద్మభూషణ్ రావడం అంటే అది నా చలన చిత్ర పరిశ్రమకు రావడమే. నా హిందూపూర్ ప్రజలకు రావడమే, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ కు రావడమే అంటూ బాలకృష్ణ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత నాలుగు సినిమాలు హిట్ అవ్వడం.. ఆన్‌స్టాపబుల్ షోతో రీ ఎంట్రీ ఇవ్వడం.. ఇప్పుడు పద్మా అవార్డు కూడా రావడంతో బాలయ్య మరో మెట్టు ఎక్కేశాడు అంటూ కామెంట్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కొందరు అయితే బాలకృష్ణకి పద్మభూషణ్ రావడం ఆలస్యం అయ్యింది అన్నారు. వాళ్లకి ఒకటే చెప్పాను. నేను ఎప్పుడు వాటి గురించి పట్టించుకోలేదు. నా పనే నాకు దైవం అంటూ బాలయ్య చెప్పుకోచ్చాడు.




# భారీ అంచనాలను పెంచుతున్న వీడి-12



లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వీడీ12. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. విజయ్ దేవరకొండ ఇందులో పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం.



# ప్రభాస్ వంటకాలకు హీరోయిన్ ఫిదా



గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ. ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ప్రభాస్ ఇంటి నుంచి పసందైన రుచులతో కూడిన భోజనం సెట్స్‌కు వస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రభాస్ తన ఆతిథ్యంతో ఊపిరాడకుండా చేస్తాడని ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు చాలా సందర్భాల్లో కూడా చెప్పారు. కాగా ఇప్పుడు ప్రభాస్ ఇంటి విందుకు ఫిదా అయిపోయిన వారి జాబితాలో ఫౌజీ హీరోయిన్ కూడా చేరిపోయింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది. సెట్స్‌లో బ్రేక్ టైంలో ప్రభాస్ కిచెన్‌లో వండిన హెూం ఫుడ్‌ను ఆరగించింది ఇమాన్వీ. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో గ్లింప్స్ షేర్ చేసింది. రుచికరమైన యమ్మీ యమ్మీ భోజనం రుచి చూపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.





# కలెక్టర్ కాబోయి యాక్టర్ అయింది

డాక్టర్ కాబోయి..యాక్టర్ అయ్యాను అనే సామేత చాలాకాలం నుంచి మనం వింటూనే ఉన్నాం. కానీ ఓ హీరోయిన్ కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా మారింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు.. రాశి ఖన్నా.అవును ఇది నిజం. రాశి ఖన్నా కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే...రాశి ఖన్నా 1990 నవంబరు 30న న్యూఢిల్లీలో జన్మించారు. రాశి ఖన్నా మొదటి నుంచి కూడా బ్రిలియంట్ స్టూడెంట్.స్కూల్లో , కాలేజీలో టాపర్. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాశి ఖన్నా,తొలుత ఉద్యోగం చేయలని భావించింది. అందుకే కలెక్టర్ చదవాలని కోరుకుంది. కొంతకాలం ట్రైనింగ్ తీసుకొని పరీక్షలు కూడా రాసింది. కానీ విఫలం అవ్వడంతో ఆ తర్వాత నటనపై ఆసక్తి పెంచుకొని సినీ రంగం వైపు అడుగులు వేసింది.రాశి ఖన్నా తెలుగు, తమిళం , హిందీ సినిమాలలో నటించారు.ఆమె తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచియమైంది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. 'జోరు','జిల్','బెంగాల్ టైగర్', 'శివం', 'సుప్రీం', 'హైపర్', 'జై లవ కుశ', , 'టచ్ చేసి చూడు', 'తొలిప్రేమ', 'శ్రీనివాస కళ్యాణం' తదితర సినిమాల్లో నటించారు.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ రాశి ఖన్నా సొంతం. కెరీర్ స్టార్ చేసి పుష్కరకాలం అయినప్పటికీ అమ్మడు కెరీర్‌లో పెద్దగా హిట్లు లేవనే చెప్పాలి. కారణాలు తెలియదు కానీ స్టార్ హీరోలతో నటించే అవకాశం రాశి ఖన్నాకు దక్కలేదనే చెప్పాలి. ఎన్టీఆర్ మినయిస్తే మిగిలిన హీరోలెవ్వరూ కూడా రాశి ఖన్నా వైపు కన్నెత్తి చూడలేదు. ఇక సెకండ్ గ్రేడ్ హీరోలతో రాశి ఖన్నా నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొల్తా కొట్టాయి. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ అమ్మడుకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. బాలీవుడ్‌లో బికినీ, లిప్‌లాక్ వంటి సన్నివేశాల్లో నటించినప్పటికీ పెద్దగా లాభం లేకపోయింది.రాశి ఖన్నా ప్రస్తుతం హిందీలో వెబ్ సిరీస్‌తో పాటు యోధ సినిమాలో యాక్ట్ చేస్తోంది. తెలుగులో పద్ధతి కనిపించే రాశి ఖన్నా..బాలీవుడ్‌లో మాత్రం హాట్‌గా కనిపిస్తోంది. అక్కడి హీరోలతో లిప్‌లాక్‌లు ఇస్తూ రెచ్చిపోతుంది. ఇలా ఐఏఎస్ కావాల్సిన రాశి ఖన్నా హీరోయిన్‌గా మారింది.